ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను.
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను.
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

శనివారం 25-10-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :143 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



విక్టోరియా పార్లమెంట్ సందర్శన

ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన ప్రక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పేజి 2లో

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

### ఆర్జేడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు



బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగత్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. పేజి 2లో



## డిజైన్ లోపం..

## ఆ 2 నిమిషాలే కీలకం

### 'స్లీపర్'లో ఎందుకీ ప్రమాదాలు..?

కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మరి ఈ ప్రమాదాలకు కారణాలేంటి..?


పేజి 2లో



# కర్నూలు బస్సు ప్రమాదం..

## నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

- ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు.
- అన్ని జిల్లాల్లో బస్సులకు సాంకేతిక తనిఖీలు చేపట్టాలని అన్నారు.
- ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
- ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.



అమరావతి: కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.

ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.

## కర్నూలు ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను బలోపేతం చేయాలి: తెలంగాణ గవర్నర్



2 లో

## కర్నూలు దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు: హోం మంత్రి అనిత



కర్నూలు: కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. పేజి 2లో

## కర్నూలు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించాం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరిన నేపథ్యంలో.. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. పేజి 2లో

## సీఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

### పెళ్లికి ఆహ్వానిస్తూ పత్రిక అందచేత



**హైదరాబాద్,అక్టోబర్24 :** టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పనున్నారు. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. నటి శిరీష లేళ్లతో వివాహ బంధంలో అడుగుపెట్టనున్నారు. నారా కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న నారా రోహిత్.. శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన వివాహానికి రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా రోహిత్ – శిరీషల వివాహం ఈ నెల అక్టోబర్ 30న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ వేడుకలను ఏకంగా నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. పేజి 2లో

## డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను.. తెలంగాణకు చెందిన హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన రంగనాథ్.. పవన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటలకు పైగా వీరిద్దరూ.. వివిధ అంశాలపై ఏకాంతంగా చర్చించనట్లు సమాచారం. మర్యాద పూర్వకంగా భేటీ జరిగినట్లు పవన్ కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# సంపాదకీయం

## సంస్కృతి శాపమా వరమా

సంస్కృతీ సంప్రదాయాల ప్రభావం నుంచి పూర్తిగా బయటపడటం మనకు అసాధ్యం. భూమ్మీద ఉన్నంతవరకూ గురుత్వాకర్షణను తప్పించుకోవటం ఎలా సాధ్యపడదో సంస్కృతి విషయంలోనూ మన పరిస్థితి అంతే! మనల్ని బంధించేది గురుత్వాకర్షణ శక్తి అని గుర్తించిన తర్వాతే దాన్ని అధిగమించే నియమాలను కనిపెట్టి అంతరిక్ష విన్యాసాలను చేయగలుగుతున్నాం. ఆకాశ ప్రయాణాలను సాగించగలుగుతున్నాం. అట్లాగే సంస్కృతిలో మంచిచెడులను గుర్తిస్తేనే మంచిని పెంచగలం. చెడుని తుంచగలం. ఒకనాటి పాశ్చాత్య ఆధిపత్యానికి సంస్కృతే కారణమని గట్టిగా వాదించే ఆర్థిక చరిత్రవేత్త జోల్ మోకియర్ ఈసారి నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. పాశ్చాత్య సంస్కృతి ఒక్కదానికే ఆ శక్తి ఎట్లా వచ్చింది? మిగతా వాటిల్లో అదెందుకు లేదు? మోకియర్ ప్రతిపాదనల లోతుల్లోకి వెళితేనే నిజం కొంత తెలుస్తుంది.

ఐజాక్ న్యూటన్ గురుత్వాకర్షణ శక్తిని ప్రతిపాదించటం విజ్ఞానశాస్త్ర గతినే మార్చేసింది. ఇది అందరికీ తెలిసిందే. న్యూటన్ ముందూ తర్వాతా ఎందరో మహామహులు తమ ప్రయోగాలు, పరిశీలనలు ఆధారంగా విశ్వం స్వరూప, స్వభావాలను వర్ణించి మన ఆలోచనల్లో సమూల మార్పులు తెచ్చారు. అనుభవ జ్ఞానం ఆధారంగానే మన అభిప్రాయాలను ఏర్పరుచుకోవాలనీ నిర్దేశించారు. పెద్దలు చెప్పారనో, పవిత్ర గ్రంథాలు పేర్కొన్నాయనో భావిస్తూ పరిశీలనాశక్తిని కొండెక్కిస్తే మన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని మన అవసరాలకు అనుగుణంగా సమర్థంగా ఉపయోగించుకోలేమనీ తేల్చిచెప్పారు. మనుషులు పారిశ్రామిక విప్లవంలోకి అడుగు పెట్టటానికి ప్రయోగ%-పరిశీలన ఆధార ఆలోచనలే ప్రధాన కారణమయ్యాయి.

మరి ఈ ఆలోచనలు యూరపులోనే పరిపక్వతను పొంది, అక్కడే పారిశ్రామిక విప్లవానికి ఎందుకు దారితీశాయి? వేల సంవత్సరాల నాగరికతలకు నిలయాలైన ఆసియా, ఆఫ్రికా ఖండాలు ఆ పరిణామానికి తొలుత ఎందుకు దూరంగా ఉండిపోయాయి? కారణం ఎక్కడ ఉంది? ఆ లోపానికి బాధ్యులెవరు? ఆసియా, ఆఫ్రికాలకు కాలం కలిసి రాలేదా? ప్రకృతిలోని అసమానతలే అందుకు దోహదం చేశాయా? సంప్రదాయాలూ, సంస్కృతులూ కొత్త ఆలోచనలకు ప్రతిబంధకాలయ్యాయా? ఇవన్నీ కీలక ప్రశ్నలు. అన్నీ పారిశ్రామిక విప్లవం చుట్టూ తిరిగేవే. పారిశ్రామిక విప్లవం కొన్ని దేశాలకు ఆధిపత్యాన్ని కట్టబెడితే, కొన్ని దేశాలకు పరాధీనతను ప్రసాదించింది. ధనిక-పేద దేశాలను సృష్టించింది. వలసరాజ్యాలు, సామ్రాజ్యాల ఏర్పాటుకు దారితీసింది. ఒక్కమాటలో చెప్పాలంటే పారిశ్రామిక విప్లవానికి సాటిరాగలిగిన విప్లవం మానవజాతి చరిత్రలోనే లేదు. అంతటి ప్రభావం చూపించిన పారిశ్రామిక విప్లవానికి దోహదం చేసిన కారణాలను మోకియర్ విశ్లేషిస్తే, దాని తదనంతరం ఏర్పడిన ఆర్థిక వ్యవస్థలో సృజనాత్మక విధ్వంసం ద్వారా వచ్చే సాంకేతిక మార్పులను ఆయనతో పాటు నోబెల్ బహుమతిని పంచుకున్న ఫిలిప్పే ఆగియన్, పీటర్ హౌయిట్‌లు పరిశోధించారు.

మనం సంస్కృతి అనే పదాన్ని తరచూ చాలా పరిమిత అర్థంలో వాడతాం. సామాజికశాస్త్రాల్లో దానికి చాలా విస్తృతార్థం ఉంది. సంప్రదాయాలు, పూజలు, ఆరాధనా పద్ధతులు, కుటుంబ సంబంధాలు, మంచీచెడులు, ధర్మాధర్మాలు, నైతిక ప్రవర్తనలు, బాధ్యతలు లాంటివన్నీ సంస్కృతిలో భాగమే. కానీ వీటన్నిటికంటే మించింది వివేచనాశక్తి. హేతుబద్ధంగా ఆలోచించగలిగే తత్వం. కాలక్రమంలో సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలు ముందుకాళ్లకు బంధనాలుగా మారతాయి. వాటిని తొలగించుకునే శక్తి కూడా సంస్కృతిలో భాగంగానే మనుషులకు లభించాలి. అలా లభించాలంటే వివేచనాశక్తి, హేతుబద్ధ ఆలోచనలకు సంస్కృతిలో ప్రాధాన్యత ఏర్పడాలి. ముఖ్యంగా సమాజంలో పై మెట్టులో ఉన్న వర్గాలు సంస్కృతిలో ఆ మేరకు సంస్కరణలకు మార్గాలు తెరవాలి. అట్లా యూరపులో కొత్త ఆలోచనలకు ద్వారాలు తెరవబట్టే పారిశ్రామిక విప్లవం సాధ్యమైందని జోల్‌మోకియర్ ప్రతిపాదించారు.

వలసదేశాలను దోచుకోవటం, ఆఫ్రికా వాసులను బానిసలుగా అమెరికా ఖండానికి తీసుకువెళ్లటం, అక్కడి నుంచి బంగారం, వెండి లోహాలను కొల్లగొట్టటం, బలప్రయోగంతో ఆసియా-ఆఫ్రికా వ్యాపారస్థలను లొంగదీసుకోవటం, అతితక్కువ ధరలకు ముడిసరుకులను తరలించుకుపోవటం, రైతుల చేతుల్లో నుంచి భూములను తొలగించి వారిని కార్మికులుగా మారేలా చేయటం, బ్రిటన్‌కు భూమిపైపొరల్లో బొగ్గు తేలికగా లభించటం లాంటివన్నీ కలగలిసి పారిశ్రామిక విప్లవానికీ, ఆ తర్వాత యూరోపు ఆధిపత్యానికీ దోహదం చేశాయనీ చెప్పే వాదనలను తోసిపుచ్చుతూ జోల్‌మోకియర్ చేసిన ప్రతిపాదనలు ఆర్థిక చరిత్రకారుల్లో ఇప్పటికీ చర్చలను రగుల్చుతూనే ఉన్నాయి. ప్రయోగాలకూ, పరిశీలనలకూ ప్రాధాన్యమిచ్చే సంస్కృతి యూరపులో కొలంబస్ సాహసిక నౌకాయానాల కాలం నుంచి మొదలై ఐజాక్ న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించే నాటికి గట్టిగా స్థిరపడిందనీ, 18వ శతాబ్దంలో అదింకా బలపడి పారిశ్రామిక విప్లవానికి కావాల్సిన మేధో భూమికను తయారుచేసిందన్నదే మోకియర్ ప్రతిపాదనల్లో ప్రధానమైంది. ఆ సంస్కృతి వల్లే అనేక రంగాల్లో విజ్ఞానం పోగుపడి, యంత్రాల తయారీకి దారితీశాయని చెప్పారు. దేశాల తలరాతలను సంస్కృతే మార్చిందనీ, దేశాల మధ్య ఆర్థిక అంతరాల అన్వేషణకు సంస్కృతిలోకే తొంగిచూడాలని చెబుతూ మోకియర్ ఎన్నో ఉదాహరణలు ఇచ్చారు. మోకియర్ దృష్టి నుంచి చూస్తే సొంత సంస్కృతి సర్వశ్రేష్ఠమని గుడ్డిగా భావించే ఏ సమాజమూ ముందుకు వెళ్లలేదు.

మోకియర్ ప్రతిపాదనలతో నూటికినూరుపాళ్లు ఏకీభవించటం కష్టమైనా చాలా దేశాల్లో జాతీయ సంస్కృతి పేరుతో భిన్నాభిప్రాయాలను కాలరాస్తున్న నేపథ్యంలో, సంస్కృతిలోని లోపాలను ఎత్తిచూపే వారిని దేశ వ్యతిరేకులుగా ముద్రవేస్తున్న కాలంలో సంస్కృతిలోని మంచిచెడులను చర్చించుకోటానికి మళ్లీ అవి ఒక సందర్భాన్ని ఇచ్చాయి. పారిశ్రామిక విప్లవానికి దోహదం చేసిన ఆలోచనాపరులందరూ తమతమ ప్రతిపాదనలతో సంప్రదాయ సంస్కృతీ పునాదులను కదిలించారు. అలా కదిలించకపోతే ప్రగతి సాధ్యమయ్యేదే కాదు. మోకియర్ వాదన సారాంశాన్ని 10 అంశాలుగా చూడొచ్చు.

1) జ్ఞానసముపార్జనకు, కొత్త ఆవిష్కరణలకు, ప్రగతి భావనకు సమాజంలో గౌరవం పెరగటం మొదటిదిగా చెప్పుకోవచ్చు. ఒకప్పుడు మతపరమైన విషయాలకే తప్ప ఇతరత్రా వాటికి గౌరవస్థానం ఉండేది కాదు.

2) 1500-1800 మధ్యకాలంలో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆలోచనాపరులు సరిహద్దులను చెరిపివేసి అన్నిటినీ ఇచ్చిపుచ్చుకున్నారు. దీన్నే సరిహద్దులను దాటిన మేధగా పిలిచేవారు. ప్రకృతిని అర్థం చేసుకోవటం ద్వారా జీవితం మెరుగుపడుతుందనే భావనను బలంగా వ్యాప్తిచేశారు. 3) రాజకీయ, న్యాయ, నైతిక అంశాలపై కొత్త ఆలోచనలు రేకెత్తిస్తూనే ఉపయోగకర జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అంటే జ్ఞానం మనిషికి ప్రత్యక్షంగా ఉపయోగపడాలి. అతని జీవన పరిస్థితిని మెరుగుపర్చటమే దాని పరమార్థం కావాలి. 4) జ్ఞానం అనేది నిరంతరం విస్తరించేదిగానూ ప్రగతికి దోహదం చేసేదిగానూ పేర్కొంటూ భవిష్యత్తు మరింత అభివృద్ధిదాయకమన్న ఆశను పెంపొందించారు. 5) రాయల్ సొసైటీ లాంటి విజ్ఞానసంఘాలు విరివిగా ఏర్పడ్డాయి. పుస్తకాలు, విజ్ఞానసర్వస్వాలు ప్రచురితమయ్యాయి. కొత్త పరికరాల సృష్టి, ఆవిష్కరణలతో ఉత్పత్తి పెరిగింది. 6) యూరపులోని చిన్నచిన్న రాజ్యాల మధ్య పోటీ భావవ్యక్తీకరణ స్వేచ్ఛను పెంచింది. రాజకీయ, సైనిక అవసరాలు కూడా ఆవిష్కరణల్లో పోటీకి కారణమయ్యాయి. 7) ప్రశ్నించే స్వేచ్ఛకూ, భిన్నాభిప్రాయాలను సహించే ధోరణికీ ప్రోత్సాహం పెరిగింది. ఈ రెండు లేకపోతే శాస్త్రీయపురోగతే ఆగిపోయేది. ప్రశ్నించటం వల్ల తప్పులను వెంటనే సవరించుకునే వీలుకలిగింది. మరోవైపు సంప్రదాయాలనూ, చర్చి ఆధిపత్యాన్నీ ప్రశ్నించటం మొదలైంది. 8) మత చింతనాపరుల కంటే నూతన భావాల, పరికరాల ఆవిష్కర్తల ప్రతిష్ఠ పెరిగింది.

# నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

మొదటి పేజీ తరువాయి

నేరాల రేటులో భాజపా పాలిత రాష్ట్రాలే ముందువరుసలో ఉన్నాయని, అక్కడ వారు ఏం చేస్తున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. మహాగఠ్‌బంధన్ ఈ నిరుపయోగమైన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కూలదోస్తుందన్నారు. ఒక ఇంజిన్ అవినీతిమయమైందని, మరో ఇంజిన్ నేరపూరితమైందని దుయ్యబట్టారు. బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించిన సంగతి తెలిసిందే.




దానిపై తాజాగా మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ స్పందించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే.. అవినీతి రహిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో మాట్లాడారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం పాల్పడిన 55 కుంభకోణాల గురించి ప్రధాని మోదీనే వెల్లడించారు. ఆ అవినీతిపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు..? మోసాలు జరుగుతున్నప్పుడు, ఎలాంటి చర్యలు లేనప్పుడు దానిని జంగల్ రాజ్ అంటారని ఎత్తి పొడిచారు. ఆర్జేడీ తేజస్వి వ్యాఖ్యల వేళ.. భాజపా స్పందించింది. ఆయన్ను అవినీతిపరుడని కేంద్ర మంత్రి నిత్యానంద్‌రాయ్ అభివర్ణించారు. అవినీతికి పర్యాయపదంగా మారిన వ్యక్తి దాని గురించి మాట్లాడుతుంటే షాకింగ్‌గా ఉంది. అపారమైన సంపదను కూడబెట్టుకున్న ఈ కుటుంబం వల్ల బిహార్ వెనక్కి వెళ్లిపోయిందని వ్యాఖ్యలు చేశారు. యాదవ్ కుటుంబసభ్యులు పలు కేసులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ విమర్శలు చేశారు. దీనికిముందు బిహార్ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారని ధ్వజమెత్తారు.

## కర్నూలు దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు: హోం మంత్రి అనిత

మొదటి పేజీ తరువాయి

ప్రమాదం నేపథ్యంలో త్వరలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక మంత్రుల సమావేశం నిర్వహిస్తామన్నారు. బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. ఓవర్ స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తామని తెలిపారు. ప్రైవేటు ట్రావెల్స్ మధ్య అనారోగ్యకర పోటీ ఉందని, దాన్ని నివారిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలు వచ్చాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్‌ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్‌ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. " బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోంది" అని ఎస్పీ వివరించారు.

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## కర్నూలు ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను బలోపేతం చేయాలి: తెలంగాణ గవర్నర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు న్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేమూరి కావేరి మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

## సిఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 25న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలవుతాయి. అక్టోబర్ 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం జరగనుంది. అక్టోబర్ 28న మెహందీ వేడుక, 29న సంగీత్ నైట్ నిర్వహించనున్నారు. చివరగా, అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - భువనేశ్వరి దంపతులు పెద్దలుగా ఈ వివాహ వేడుకలో పాల్గొననున్నారు. రోహిత్, శిరీషల పరిచయం వెనుక ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. వారిద్దరూ కలిసి నటించిన 'ప్రతినిధి?2' సినిమా షూటింగ్ సమయంలోనే స్నేహం ఏర్పడింది. అది క్రమంగా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో వీరి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. అయితే, నిశ్చితార్థం జరిగిన కొద్ది కాలానికే రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో పెళ్లిని వాయిదా పడింది. దాదాపు ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి తేదీ ఖరారు చేశారు. సినీ పరిశ్రమలో ఈ వివాహం'ఈ ఏడాది అత్యంత ఆకర్షణీయమైన స్టార్ వెడ్డింగ్'గా నిలవనుంది.

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

మొదటి పేజీ తరువాయి

'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## డిజైన్ లోపం.. ఆ 2 నిమిషాలే కీలకం: 'స్లీపర్'లో ఎందుకీ ప్రమాదాలు..?

మొదటి పేజీ తరువాయి




**లడిజైన్ లోపమేనా..?**

సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 2x1 సీటింగ్ ఉంటుంది. 30 నుంచి 36 బెర్తులు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36-40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్తులను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు.

**కర్నూలు జిల్లాలో దగ్ధమైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు..**

ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు.

**అలసట.. మగత..**

300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటుచేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి.

**ఆ రెండు నిమిషాలే కీలకం..**

ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.

**చైనాలో నిషేధం..**

ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

## గర్భిణీ స్త్రీ కి సకాలంలో ఏబి నెగిటివ్ రక్తాన్ని అందజేసిన కానిస్టేబుల్..

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మానస గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి సకాలంలో ఏపీ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఏబీ నెగిటివ్ రక్తం చాలా తక్కువ మందిలో మాత్రమే ఉంటుందని ఈ రక్తం కావలసి వచ్చినప్పుడు సకాలంలో దొరకక ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు వచ్చిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు అభినందనలు తెలియజేశారు.రక్త దాతలు మానవత్వానికి ప్రతీకలని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఎంతోమంది రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు.

## ఆలయానికి 50వేల రూపాయలు అందజేసిన కౌసల్య ఫౌండేషన్..




కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని పెద్దమ్మ గుడి వద్ద ఆగస్టు 27 నాడు అకాల వర్షానికి నష్టమైన గుడి పరిసరాలను పర్యవేక్షించి, భక్తులు, పెద్ద మనుషుల అభ్యర్థన మేరకు కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధిపతి పెద్దబచ్చుగారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి దేవాలయానికి 50 వేల రూపాయలతో మొరం వేయించి మరమ్మత్తుల పనులు మొదలుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనను అభినందించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వరల్డ్ పోలియో డే..




రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు వరల్డ్ పోలియో డేని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవితేజ, గెస్ట్ ఆఫ్ హానర్ గా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, స్పెషల్ గెస్ట్ గా రోటరీ రీజనల్ ఫెసిలిటేటర్ రంజిత్ సింగ్ విచ్చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అతిథులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకి పోలియో టీకాలు వేయించాలని ఈ పోలియో వల్ల చిన్నపిల్లలకి ఎన్నో ప్రమాదాలు వాటిల్లుతాయని పేర్కొన్నారు అక్టోబర్ 24 వరల్డ్ పోలియో డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వి.ఆర్.కె. కాలేజ్ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ పోలియో వ్యాధి నిర్మూలించడంలో రోటరీ పాత్ర ఎంతో ఉందని 2014లో భారతదేశ%శీ% పోలియో రహిత దేశంగా నిలిచిందని పేర్కొన్నారు కావున ప్రజలంతా ఈ పోలియో గురించి అవగాహన పెంచుకొని చిన్నపిల్లలని సంరక్షించాలని పేర్కొన్నారు.తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పోలియోపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది దానిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి,రంజిత్ సింగ్,రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ప్రెసిడెంట్ శంకర్, ట్రెజరర్ రమణ, మరియు రొటేరియన్స్ సత్యం, రాజనర్సింహారెడ్డి, సుధాకర్,కాశినాథం,నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి ఎస్సై ఉమా సాగర్




పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల జిల్లా వెలుగటూరు మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలోని పోలీసులు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ముందుగా పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కి సంబంధించిన వివరాలు ఎస్ హెచ్ ఓ కు సంబంధించిన వివరాలు బెల్ ఆఫ్ ఆర్మ్స్ విహెచ్ఎఫ్ సెట్ ఎఫ్ఐఆర్ గురించి డయల్ 100 గురించి సైబర్ మోసాల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ వివరించారు అనంతరం ఎస్సై ఉమా సాగర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుల పట్ల క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మంచి భవిష్యత్తు కోసం ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకుంటున్నాట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడం హర్షనీయం

**- వెల్గటూర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం హర్షనీయమని జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి వెల్గటూర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి మామిడిపల్లి విజయ ప్రసాద్ పేర్కొన్నారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం లోని సెక్షన్ 21(3)ను సవరించే ఆర్డినెన్స్ పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు సంతకం చేసి, కేబినెట్ లో ఆమోదింపజేసి ఆర్డినెన్స్ బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వద్దకు పంపించడం శుభపరిణామమని అన్నారు. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్న బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులు పోటీ చేసేందుకు వీలుంటుందని వ్యాఖ్యానించారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించేందుకు స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్ల నిబంధనలను అమల్లోకి తెచ్చిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2018లో పంచాయతీరాజ్ చట్టం సవరణలో ఇద్దరు పిల్లల నిబంధనను కెసిఆర్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనను ఎత్తివేసే యోచన చేయడం అభినందనీయమని, ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మామిడిపల్లి విజయ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్వాటిపై ఆఫీసర్గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు.

## ఎల్లారెడ్డి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్..




ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ శుక్రవారం ఎల్లారెడ్డిలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ.టి.సి.)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో, అధ్యాపకులతో మాట్లాడి, అందిస్తున్న విద్యా ప్రమాణాలు శిక్షణా సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మునుపటి ఐటిఐ కళాశాలను ఆధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చి, రూ.70 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేసినందుకు ఎమ్మెల్యే కి మనఃపూర్వక ధన్యవాదాలు" తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డిలో ఏటిసి స్థాపన సహకరించిన టాటా గ్రూప్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సెంటర్ ద్వారా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించే అవకాశం లభిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక కోర్సులు ప్రారంభించి, ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే తెలిపారు.

## పేకాట రాయుళ్లను పట్టుకున్న న్యాల్కల్ ఎస్సై.

జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండల పరిధిలో పేకాట ఆడుతున్న వారి పై పోలీసులు దాడులు నిర్వహించారు.నమ్మదగిన సమాచారంతో న్యాల్కల్ సబ్ ఇన్స్పెక్టర్ అజిత్ పోలీసులు రాజోల గ్రామంలో ప్రత్యేక తనిఖీలు చేస్తూ గ్రామంలోని జర్నప్ప వ్యవసాయ క్షేత్రంలోని చెరుకు తోటలో జూదం ఆడుతున్న 11 మంది జూదరులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సుజిత్ తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన 11 మంది వ్యక్తులు జూదం ఆడుతుండగా వారి వద్ద నుండి రూ:1,80,000 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.



## కోయ మహిళల ఆరోగ్యంపై పరిశోధనకు పిహెచ్‌డీ

**కాకతీయ విశ్వవిద్యాలయ పరిశోధకురాలుం బత్తినీ వాణికి గౌరవం**


OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
PRESS NOTE

కాకతీయ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగానికి చెందిన పరిశోధకురాలు బత్తినీ వాణి సోషల్ వర్క్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిఎచ్.డి) డిగ్రీకి అర్హత సాధించారు. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయం పరీక్షల కంట్రోలర్ కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. వాణి డాక్టరల్ థీసిస్ శీర్షిక ం "తెలంగాణ రాష్ట్ర ఐటీడీఏ ఏటూరునాగారంలోని కోయ తెగ మహిళలలో ఆరోగ్యాన్ని కోరుకునే ప్రవర్తన – ఒక అధ్యయనం". ఈ పరిశోధనలో ఆమె కోయ గిరిజన మహిళల ఆరోగ్య సంరక్షణ పద్ధతులు, ఆరోగ్య అవగాహన స్థాయి, ఆరోగ్యానికి సంబంధించిన ప్రవర్తనా అంశాలను లోతుగా విశ్లేషించారు. ఈ పిహెచ్‌డీ పరిశోధన ప్రొఫెసర్ టి. రమేష్ (రిటైర్డ్) పర్యవేక్షణలో పూర్తయింది. వాణి అర్హతను ధృవీకరిస్తూ పరీక్షల కంట్రోలర్ అధికారిక ప్రెస్ నోట్ విడుదల చేశారు. సంబంధిత నోటిఫికేషన్ కాపీలను రిజిస్ట్రార్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), యూనివర్సిటీ న్యూస్, ఇతర సంస్థలకు పంపించారు. ఈ విజయం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా ప్రావీణ్యానికి, అలాగే గిరిజన, సామాజిక సంక్షేమ రంగంలో జరుగుతున్న పరిశోధనలకు మరొక గౌరవప్రదమైన మైలురాయిగా నిలిచింది.

## తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**విద్యార్థులకు తుపాకుల పని విధానంపైం అవగాహన కల్పించిన పోలీసులు**



తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజలలో పోలీసు వ్యవస్థపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో సేవాభావం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా నలంద కాలేజీ, గీత కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పోలీసు శాఖ వినియోగించే ఆయుధాలు, రక్షణ పరికరాలు, కమ్యూనికేషన్ పద్ధతులు విద్యార్థులకు చూపించి వాటి ఉపయోగం వివరించారు. పోలీసు అధికారులు ఎకె%-%47తో పాటు సర్వీస్ రివాల్వర్, రైఫిల్, తుపాకుల రకాలు, వాటి ఫైరింగ్ రేంజ్, నిర్వహణ విధానం గురించి విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. పోలీసులు సాధించే శిక్షణ, రోజువారీ విధులు, నేరాల నివారణలో సాంకేతికత ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.శివానందం మాట్లాడుతూ "పోలీసు వ్యవస్థపై విద్యార్థుల్లో సానుకూల దృక్పథం పెంపొందడం అవసరం. పోలీసులు ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటారు. యువతలో సద్విమర్శ పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ యాదగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా వివిధ ఆయుధాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమం ముగింపు సమయంలో విద్యార్థులు పోలీసుల సేవా తపనను అభినందించారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వేంకటేశ్వర గార్డెన్ లో గుంజపడుగు మాజీ ఎంపీటీసీ సభ్యులు తూర్పాటి రాజ్యలక్ష్మి-రవి లా కూతురి వివాహానికి మరియు రాఘవపట్నం గ్రామ మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, నారాయణ కొడుకు అనిల్ – పూజిత లా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత అనంతరం గోవిందుపల్లె గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోట మహేష్ మేనకోడలు కరవత్తుల హ్రిద్య నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత ఈ శుభ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, మాజీ ఏఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, పాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, నాయకులు కందుకూరి సత్తన్న, అలిశెట్టి రవి, మారం రాజశేఖర్, మధుకర్ రెడ్డి, ఇప్ప మల్లేశం, నవ్వ అంజన్న, సురేష్, జీవన్ రెడ్డి, మహేందర్, కె సత్తన్న, లింగారెడ్డి, పాదం రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దళిత సంఘాల ఆధ్వర్యంలో టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం

దళిత సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా చిప్పల యాదగిరి, పొన్నాల కుమారులు మాట్లాడుతూ , “ఐక్యంగా ఉంటే దళితులు అన్ని స్థాయిలకు ఎదుగుతారనీ. ఐక్యతే మన బలం, ఐక్యతే మనకు గౌరవం తెస్తుంది” అని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, “జర్నలిస్టుల సమస్యలతో పాటు బహుజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తాన్నారు. టీజేయూ ప్రతి విలేకరికి అండగా నిలుస్తుందని దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాము” అన్నారు. నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి .మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాసు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వేగొండ. దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య. మాల




మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టరాజు. అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్. డిబిఎఫ్ ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు. తదితరులు పాల్గొన్నారు.

# యువకుడికి సన్మానం



రోడ్డుపైన దొరికిన పుస్తెను పోగొట్టుకున్న మహిళకు అప్పగించిన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరేళ్లకు చెందిన జంగిలి తిరుపతిని బీసీ సంఘం నాయకులు న్యాయవాది జాజాల రమేష్ ఆధ్వర్యంలోని పలువురు యువకులు, గ్రామస్తులు శుక్రవారం జంగిలి తిరుపతిని అభినందించారు. గురువారం గ్రామంలో రోడ్డుపైన తిరుపతికి పుస్తె దొరికింది. తనకు దొరికినట్టు ఫోటో తీసి స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశాడు. బాధిత మహిళ తనదేనని సంప్రదించగా పుస్తెను అందించాడు. రూ .25 వేల వరకు విలువగల పుస్తెను నిజాయితీగా అందించిన తిరుపతిని గ్రామస్తులు అభినందిస్తూ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు జాజాల రమేష్ , శ్యామల మధుకర్, పురంశెట్టి సుధాకర్ కొదురుపాక మల్లేశం, వేముల రమేష్ , పాదం పోచమల్లు, ఈదునూరి బక్కయ్య, గుర్రం మహేష్, జంజురు సాంబయ్య రైతులు పాల్గొన్నారు

# తల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ఉత్తమ లక్ష్యసాధనకు : మోటివేషన్ క్లాసులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సంకల్పంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మరియు చదువుపై ప్రేరణ కలిగించేందుకు ప్రత్యేకమైన నిపుణులచే మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు



ములకలపల్లి మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ స్పీకర్ సురేంద్ర ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

**విద్యార్థులకు ధైర్యంగా మాట్లాడటం**

ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను సులభమైన టెక్నిక్‌లతో గుర్తుంచుకోవటం పరీక్షల సమయంలో తడబడకుండా సమాధానాలు రాయటం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలను గౌరవించడం సమాజంలో మారుతున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవటం క్షణికావేశాలకు లోనుకాకుండా చిన్న వయసులోనే ఆత్మహత్యల వంటి తప్పుడు నిర్ణయాలకు పోకుండా ఉండటంఆకర్షణలకు లోనై ప్రేమ వ్యవహారాల్లో పడకుండా ఉన్నతమైన లక్ష్యాలను సాధించటంపై ముఖ్యమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మండల నాయకులు కారం సుధీర్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సునీత, కటికనేని ఆదిత్య, కళాశాల ప్రిన్సిపాల్ కల్పన కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం.

జహీరాబాద్ నియోజకవర్గంలో కోహిర్ మండలం మాజీ జెడ్పీటీసీ రాందాస్ అనారోగ్యానికి గురై జహీరాబాద్ పట్టణంలోని సన్రోహి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం శుక్రవారం నాడు రాందాస్ ను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి వైద్యులతో మాట్లాడి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. వైద్యులు నిరంతరం మంచి వైద్యాన్ని అందించి రాందాస్ త్వరలో కోరుకునే విధంగా కృషి చేయాలన్నారు.

# అభివృద్ధి పక్షాన నిలబడాలి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన : నాయకులు



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క (అనసూయ) మరియు రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రజలకు మేలు చేసే విధానాలతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పక్షాన నిలిచి నవీన్ యాదవ్ ఘన విజయంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సదర్ లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బేరి రామచంద్ర యాదవ్



పటాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ లో సదర్ కార్యక్రమం జరిగింది. ఈ సమ్మేళనంలో కార్పొరేటర్స్ రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, కుమార్ యాదవ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, బండారు పాండు రంగారావు యాదవ్, తోకల రాజు యాదవ్ మొదలగు నాయకులు పాల్గొన్నారు. యాదవులు సంఘటితంగా ఉండి విద్య, రాజకీయ రంగాలలో అభ్యున్నతి సాదించాలి అని, ముక్యంగా యువకులు చొరవతో ఉండి సంస్కృతీ సంప్రదాయాలతో పాటు అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేయాలని పరస్పర సహకారం తో పనిచేసి జాతి అభివృద్ధికి తోడ్పాడావాలెనని ఆకాంక్షించారు. అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలూ చేరుకోవాలనని ఆ శ్రీ కృష్ణ భగవానుడు బోదించిన గీతోపదేశం స్ఫూర్తిగా ఆదర్శంగా ఉండవలేనని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించిన యాదవ యూత్ మెండే కుటుంబ సభ్యులు ఆంజనేయులు, సుజాత అధిక సంఖ్యలో పాల్గొన్న ఇతర మహిళలను అభినందించారు.

# గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న వి.జగదీశ్వర గౌడ్,అనిల్ కుమార్ యాదవ్



గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పండుగ పురస్కరించుకుని లింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ నందు నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర గౌడ్, వెంకట్ రెడ్డి,అయాజ్ ఖాన్, జావేద్,దస్తగిరి,జంగీర్,అలీ,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల లో పాల్గొన్న బండి రమేష్



కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి మరియు కూకట్పల్లి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు మొహమ్మద్ సలీముద్దీన్ ల జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి.టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గోపాల్ చౌదరిని మరియు సలీం ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడే నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య ,ఫణి కుమార్ ,నలిని కాంత్, కిట్టు , శివ చౌదరి, కామినేని వాసు, హరి ప్రసాద్ నాయుడు , సోను, శ్రావణ్ ,రాజుముదిరాజ్ కళ్యాణ్ , నజీర్, అబ్దుల్లా, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన ఎన్.శంకర్,

**– మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.**



సదాశివపేట మండలంలో గల వెల్టూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం మరియు ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఉన్నత పాఠశాల వెల్టూర్ నందు 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి, విద్యార్థులకు జరుగుచున్న సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్.ఏ)-1 పరీక్షలను పరిశీలించి, విద్యార్థులకు పలు సూచన లు అనగా ప్రశ్నాపత్రంలో వచ్చిన ప్రశ్నలు జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని, అర్థం కాని విషయాలను,పరీక్షా అనంతరం సబ్జెక్టు టీచర్లకు అడిగి నివృత్తి చేసుకోవాలని తెలపడం జరిగిందన్నారు, అదేవిధంగా ప్రతిరోజు ఇంటి వద్ద ఉదయం మరియు సాయంత్రం విషయాల వారీగా సమయసారణి వేసుకొని, ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలని, అర్థం కాని విషయాలను తరగతిలో టీచర్స్ ను అడిగి తెలుసుకోవాలని తెలుపడం జరిగిందన్నారు.ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో పూర్వ ప్రాథమిక తరగతిని పరిశీలించగా ఇప్పటివరకు 9 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందడం జరిగిందని హెచ్.ఎం తెలిపారని, ఇంకా సంఖ్యను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్.ఎం కు తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎంలు కుబ్యానాయక్, రామ్ నర్సింహారెడ్డి, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలి: గవర్నర్



విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని, సాంకేతికతను, పరిశోధనలను అభివృద్ధి చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. వర్గల్ మండలంలోని కావేరి విశ్వవిద్యాలయం, కావేరి సీడ్ కంపెనీని సందర్శించి ప్రభుత్వం విద్య రంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి గవర్నర్ తెలిపారు. కావేరి యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ప్రొఫైల్ను పరిశీలించారు.

# కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు

**– డిపో మేనేజర్ వి.వేణుగోపాల్**

కార్తీక మాసం సందర్భంగా టి జి ఎస్ ఆర్ టి సి కుషాయిగూడ డిపో నుంచి అతి తక్కువ ధరలో పెళ్లిళ్లకు శుభకార్యములకు పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సులు అద్దెకు ఇవ్వబడునని డిపో మేనేజర్ వి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంచారామాలు, శ్రీశైలము, వేములవాడ, అరుణాచలం, కొమరవెల్లి మల్లన్న వాటి పుణ్యక్షేత్రాలకు, భక్తులు కోరుకున్న యాత్రలకు బస్సులు కిరాయికి ఇవ్వబడునని తెలిపారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా కీసర గుట్టకు ఈసీఐఎల్ బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

